మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్‌లోని స్థానిక ఐఎల్‌టిడి సెంటర్ సమీపంలో ఉన్న యూనియన్ బ్యాంక్ గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థలో మగ్గం వర్క్‌పై ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ తాడి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణ ఈనెల 22 నుంచి ప్రారంభమవుతుందన్నారు. మగ్గం వర్క్ నేర్చుకునేందుకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వాసులు మాత్రమే అర్హులన్నారు. కనీసం 9వ తరగతి చదివి ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 0883- 2420242, 2428807, 9701359954, 778059939 నెంబర్లను సంప్రదించాలన్నారు. శిక్షణకు ఎంపికైన వారికి భోజన సౌకర్యం సంస్తే కల్పిస్తుందని ఆయన తెలిపారు.

ఇవేం భారాలు బాబూ...

- వినియోగదారులపై ట్రూఅప్ ఛార్జీల భారం
- అసలు కంటే కొసరే ఎక్కువ...
- విద్యుత్ ఛార్జీల పెంపుపై ఆగ్రహం

ప్రజాశక్తి - యంత్రాంగం

'వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలు వేస్తోంది. సర్దుబాటు ఛార్జీలంటూ ఎడా పెడా వాతలు పెడుతోంది. తాము అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోము. అవకాశం ఉంటే ఇంకా తగ్గిస్తాం' అంటూ ఎన్నికల సమయంలో జిల్లాలో పర్యటించిన టిడిపి అధినేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు గుప్పించారు. ప్రజలు హామీలు నమ్మ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. పట్టుమని ఆరు నెలలు కూడా కాకుండానే మూడు దఫాలుగా ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపింది. బిల్లులు చూస్తేనే షాక్ కొట్టే పరిస్థితి వచ్చిందని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. హామీలు ఏమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎప్పుడో వాడుకున్న కరెంట్‌కు ఇప్పుడు ఛార్జీలు వసూలు చేయడం ఏంటంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే అన్ని ధరలూ పెరగడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు విద్యుత్ బిల్లుల మోతతో మరింత భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాడుకున్న కరెంటుకంటే ఈ అదనపు వసూల్లే ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వాడుకున్న విద్యుత్‌కు వస్తున్న బిల్లులకు పొంతనే ఉండట్లేదని వాపోతున్నారు.



సామర్లకోటకు చెందిన కరణం ఏడుకొండలుకు తన ఇంటికి సంబంధించి జనవరిలో కరెంటు బిల్లు వచ్చింది. 73 యూనిట్లను వాడుకున్నాడు. దీనికి సంబంధించి ఎనర్జీ ఛార్జి రూ.212.49, ఫిక్స్‌డ్ ఛార్జి రూ.10, కస్టమర్ ఛార్జి రూ.30, ఇడి ఛార్జీ రూ.4.38 వెరసి రూ.256.87 అయ్యింది. కాని మొత్తం బిల్లు రూ.463.08 వచ్చింది. ఏంటి అని ఆరా తీయగా ఎఫ్‌పిపిసిఎ-1 ఛార్జి రూ.78, ఎఫ్‌పిపిసిఎ-2 ఛార్జి రూ.52, ఎఫ్‌పిపిసిఎ-3 ఛార్జి రూ.102.24 వేశారు. మొత్తంగా అదనంగా రూ.232.24 భారం పడినట్టు గుర్తించారు. గతంలో వాడుకున్న కరెంటుకు ఈ ఛార్జీలు వేసినట్టు సిబ్బంది చెప్పడంతో ఆందోళన చెందాడు. ఒకవైపు పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలో ఇబ్బందులు పడుతున్నామని, ఈ సమయంలో కరెంటు బిల్లుకు అదనపు వడ్డింపులు చేయడం సబబు కాదని ఆయన అంటున్నారు. వెంటనే వీటిని రద్దు చేయాలని కోరుతున్నాడు.

DT:07-01-2025 Time :03:14 pm
BNo 33220829758 GRP:M1
ERO SAMALKOTA
SEC SAMALKOTA TOWN
DIST KAKINADA
UNQ SC 20829758
SCNO 1453494901010733
NAME K.S.S.NAGARA.
ADDR 8-1-8
CAT :1 PH :1
SCAT : LT Domestic - Domestic
CONTRACTED LOAD 1.0KW
CONNECTED LOAD 1.0KW
MNo 4812803 MF:1.0
READING MONTH STS
PRES KWH 12488 07-01-2025 1
PREV KWH 12415 07-12-2024 1
AVG UNITS 155
BILLED UNITS 73
RMD 0.22KVA
ENERGY CHRG 212.49
FIXED CHRG 10.00
CUST CHRG 30.00
ED 4.38
SURCHARGES 0.00
ED INT 0.00
TRUEUP CHRG 0.00
FPPCA CHRG 78.00
FPPCA2 CHRG 52.00
FPPCA3 CHRG 102.24
SHORTFALL 0.00
ACD SURCHRG 0.00
FAN INSTAL 0.00
ADJ AMOUNT 0.00
LOSS/GAIN -0.11
BILL AMOUNT 489.00
GOVT SUBSIDY 26.00
BILL AFT SUB 463.00
ISD-TDS : 0.00
ARREARS
BEF 01/04/24 0.00
AFT 01/04/24 0.08
NET BILL 463.08
DUE DATE 21-01-2025

రూ.458 అదనపు భారం

కాకినాడలో ఎస్.వెంకటరత్నం కుమారునితో కలిసి ఒక ఇంట్లో నివసిస్తుంది. ప్రతి నెలా రూ.900లోపు కరెంటు బిల్లు వచ్చేది. ఈ నెల ఏకంగా రూ.1319 వచ్చింది. 183 యూనిట్లు వాడుకోగా ఫిక్స్‌డ, కస్టమర్, ఇడి, సర్‌ఛార్జీలు కలిపి రూ.1005.41 అయ్యింది. అయితే ఎఫ్‌పిపిసిఎ ఛార్జి రూ.223.20, ఎఫ్‌పిపిసిఎ-2 ఛార్జి రూ.118, ఎఫ్‌పిపిసిఎ-3 ఛార్జి రూ.117.17 మొత్తంగా రూ.458.37 అదనంగా వసూలు చేశారు. ఏకంగా ఒకేసారి రూ.458 పెంచేయడంతో ఆవేదన వ్యక్తం చేస్తుంది. వాడుకోకుండానే విద్యుత్ ఛార్జీలు పెంచడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్దుబాటు ఛార్జీల పేరుతో ఇలా భారాలు మోపడం సరికాదని ఆమె అంటోంది.


ERO KAKINADA
SEC KAKINADA-D3
DIST KAKINADA
UNQ SC 24803591
SCNO 1454423303038546
NAME SANNIBOINAME..
ADDR 3-18-157/1NEAR NARAY..
CAT :1 PH :1
SCAT : LT Domestic - Domestic
CONTRACTED LOAD 1.0KW
CONNECTED LOAD 1.0KW
MNo 7063121 MF:1.0
READING MONTH STS
PRES KWH 5453 06-01-2025 1
PREV KWH 5270 07-12-2024 1
AVG UNITS 377
BILLED UNITS 183
RMD 2.03KVA
ENERGY CHRG 909.43
FIXED CHRG 10.00
CUST CHRG 50.00
ED 10.98
SURCHARGES 25.00
ED INT 0.04
TRUEUP CHRG 0.00
FPPCA CHRG 223.20
FPPCA2 CHRG 118.00
FPPCA3 CHRG 117.17
SHORTFALL 0.00
ACD SURCHRG 0.00
FAN INSTAL 0.00
ADJ AMOUNT 0.00
LOSS/GAIN 0.18
BILL AMOUNT 1464.00
GOVT SUBSIDY 144.00
BILL AFT SUB 1320.00
ISD-TDS : 0.00
ARREARS
BEF 01/04/24 0.00
AFT 01/04/24 -0.17
NET BILL 1319.83
DUE DATE 20-01-2025

రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఎస్.వీరాస్వామి తన సొంత ఇంట్లో నివాసం ఉంటున్నాడు. విద్యుత్ ఛార్జీల భారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవరి బిల్లులో 53 యూనిట్లను వినియోగించుకున్నట్టు చూపారని తెలిపారు. ఈ యూనిట్లకు సంబంధించి రూ.208 వరకూ బిల్లు అయ్యిందని, కాని మొత్తం బిల్లు మాత్రం రూ.342.39గా చూపించి కట్టించుకున్నారని తెలిపారు. బిల్లును పరిశీలించగా ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.85, రూ.36, రూ.44.79గా పడినట్టు చూపారన్నారు. వాడుకున్న కరెంట్ కంటే అదనంగా రూ.166.59 వసూలు చేశారని వాపోయాడు. అసలు ఈ ఛార్జీలు ఏంటి?అనే దానిపై ఆరా తీయగా ఇవి 2022, 23, 24 సంవత్సరాల్లో వాడుకున్న కరెంట్‌కు ఇప్పుడు అదనపు ఛార్జీలుగా వేస్తున్నట్టు విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారని ఆయన చెప్పారు. పింఛనుతో కుటుంబాన్ని పోషిస్తున్నానని, ఇప్పటికే ధరలు పెరగడంతో పోషణ కష్టంగా ఉందని, ఈ సమయంలో ఇలాంటి భారాలు వేయడం తగదని ఆయన అంటున్నారు. ఎప్పుడో వాడుకున్న కరెంట్‌కు అప్పుడూ బిల్లు చెల్లించి, ఇప్పుడూ బిల్లు చెల్లించడం ఏంటని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి ఇలా మాట తప్పడం సరికాదన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా ఏం కనిపించట్లేదని ఆయన విమర్శించారు.

ఎన్ఐఆర్‌సిఎతో రైతులకు లబ్ధి

కేంద్ర ఉక్కు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ

ఘనంగా ఐసిఎఆర్-ఎన్ఐఆర్‌సిఎ అవతరణ దినోత్సవం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్ఐఆర్‌సిఎతో రైతులకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర ఉక్కు, గనుల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఐసిఎఆర్ - ఎన్ఐఆర్‌సిఎ అవతరణ దినోత్సవాన్ని సిటిఆర్ఐలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్ఐఆర్‌సిఎ లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఐసిఎఆర్ -ఎన్ఐఆర్‌సిఎ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. 75 ఏళ్లుగా సిటిఆర్ఐ పొగాకు రైతుల ఆర్థిక జీవన స్థితి గతులను మెరుగు పరచడానికి విశేషంగా కృషి చేసిందన్నారు. ఇప్పుడు ఈ సంస్థ పరిధిని పెంచుతూ పొగాకుతో పాటు అదనంగా పసుపు, మిరప, ఆముదం, అశ్వగంధ పంటలను చేర్చారన్నారు. ఇది ఈ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. వాణిజ్య వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయాలు పెంచే దిశగా ఎన్ఐఆర్‌సిఎగా రూపాంతరం చెందడం హర్షదాయకమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పదేళ్లుగా రైతుల ఆదాయం రెట్టింపు దిశగా, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, వ్యవసాయాన్ని వాణిజ్యంగా తీర్చిదిద్ది, దిగుమతులను తగ్గించుకునేందుక కృషి చేస్తున్నామన్నారు. ఐసిఎఆర్ - ఎన్ఐఆర్‌సిఎ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ తపన, కషితో ఎన్ఐఆర్‌సిఎగా అవతరించడం అభినంద నీయమన్నారు. భవిష్యత్తులో వాణిజ్య వ్యవసాయానికి దేశంలోనే అగ్రగామి పరిశోధనా సంస్థగా ఇది అవతరిస్తుందని ఆకాంక్షించారు.

ఐసిఎఆర్ ఎన్ఐఆర్‌సిఎ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ మాట్లాడుతూ ఐ కార్-సిటిఆర్ఐ నుంచి ఐకార్ ఎన్ఐఆర్‌సిఎగా రూపాంతరం చెందాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఏడు దశాబ్దాల నుంచి పొగాకు పంట పరిశోధనలో కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ అత్యుత్తమ శిఖరాలను అధిరోహించిందన్నారు. క్రాప్ సైన్స్ డిప్యూటీ జనరల్ డాక్టర్ టిఆర్.శర్మ మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో జన్యు వనరులు, జన్యు సంపద కీలకమని, వాటి లభ్యతపై పరిశోధన, ప్రాథమిక శాస్త్రీయ అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుత వాణిజ్య పంటల్లో వోలటైల్ పదార్థాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. పొగాకు, పసుపు, మిరప, అశ్వగంధ, ఆముదం పంటలపై పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణ దిశలో రైతుల ప్రయోజనార్థం శాస్త్రవేత్తల బృందం పనిచేయాలని కోరారు. అనంతరం ఆయన జీనోమ్ ఎడిటింగ్ ప్రయోగశాలను ప్రారంభించారు.

ప్రధాన శాస్త్రవేత డాక్టర్ కె.సుమన్‌కళ్యాణి పర్యవేక్షణలో తయారు చేసిన పసుపు క్యాప్సిల్స్, అశ్వగంధ క్యాప్సిల్స్, అశ్వగంధ, పసుపు టీ బ్యాగులు, ఇమ్యూనిటీ బూస్టర్, సబ్బులు, పసుపుతో తయారు చేసి సబ్బులు తదితరాలను పరిశీలించారు. అలాగే కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం ప్రదర్శించిన కొబ్బరి పీచు డోర్ మేట్స్, జ్యూట్ క్లాత్ బ్యాగులు, అరటి నార ఉత్పత్తులు, పలు సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్‌కుమార్, మాజీ ఎంఎల్‌సి సోము వీర్రాజు, అటరీ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా, పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

పాడిరైతుకు మందులు అందిస్తున్న పశువైద్యుడు

పలుచోట్ల పశువైద్య శిబిరాలు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం చంద్రవరం, గౌరుపల్లి గ్రామాల్లో పశువుల వైద్యులు డాక్టర్ యు.ముఖేష్, సిబ్బంది ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. నట్టల నివారణ మందులు, లంపి స్కిన్, గొంతువాపు వ్యాధి, కొక్కెర వ్యాధులు రాకుండా నివారణా టీకాలు వేసినట్టు డాక్టర్ ముకేష్ తెలిపారు. అలాగే పలు పవువులకు పరీక్షలు నిర్వహించామన్నారు. 84 మంది పాడి రైతులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రవరం సర్పంచ్ మద్దిపాటి శ్రీరామ్మూర్తి, టిడిపి నాయకులు జి.వెంకట నరసింహామూర్తి, ఎం.వీరరాఘవులు. గౌరిపల్లి సర్పంచ్ టి.సత్యనారాయణ, ఉప సర్పంచ్ తాడేపల్లి శ్రీనివాస్, యు.శ్రీహరి, నాయకులు గద్దె వీర్రాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి టీ.శ్రీనివాసరావు, ఉప సంచాలకులు డాక్టర్ ఎస్.సత్యనారాయణ, సహాయ సంచాలకులు డాక్టర్ ఎ.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

గోకవరం : మండలంలోని అచ్యుతాపురంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు నట్టల నివారణ మందులు, పశు వ్యాధి చికిత్సలు, చూలు పరీక్షలు, గర్భకోస చికిత్సలు, పశువులకు టీకాలు వేశారు. 45 మంది పాడి రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, ఆకుల కాశి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్టా అరుణ్, డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

రాత్రి వేళల్లో గస్తీ పెంపు

సమీక్షా సమావేశంలో ఎస్‌పి నరసింహకిశోర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాత్రి వేళల్లో గస్తీని మరింత పెంచాలని పోలీసు అధికారులను ఎస్‌పి డి.నరసింహకిశోర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహిరంగ మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై ముమ్మరంగా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా రిఫ్ రాఫ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. డయల్ 112కు వచ్చే కాల్స్‌కు తక్షణమే స్పందించాలన్నారు. నాటు సారా, గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి దాడులు చేయాలని ఆదేశించారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఆయా ప్రాంతాలలోని ప్రజల నుంచి సమాచారం తీసుకుని దాడులు నిర్వహించాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ భద్రత, రోడ్డు భద్రత, మహిళా భద్రత, ఇంటి భద్రతపై ప్రతి రోజూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్‌పిలు అల్లూరి వెంకటసుబ్బరాజు, ఎల్.అర్జున్, ఎల్.చెంచిరెడ్డి, ఎస్‌బి డిఎస్‌పి బి.రామకృష్ణ, ఎస్‌బి సిఐ ఎ.శ్రీనివాసరావు, డిఎస్‌సిలు, సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి నరసింహకిశోర్

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని,కార్మిక చట్టాల అమలు చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేవరపల్లిలో మంగళవారం కడియాలమ్మ గుడి వద్ద ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సిహెచ్.రమేష్ అధ్యక్షతన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. వీటి వల్ల కార్మికులు బానిసలుగా మారే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతుందన్నారు. కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చేసిందన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచిందన్నారు. రూ.15వేలు వేతనం తీసుకునేవారు కార్మికుల పరిధిలోకి రారంటూ పేర్కొందన్నారు. కనీస వేతన చట్టాన్ని నిర్వీర్యం చేశారన్నారు. 30 మంది లోపు కార్మికులు పనిచేస్తే వాళ్లు కార్మిక చట్ట పరిధిలోకి రారని యజమానుల దయా దాక్షిన్యాలపై ఆధారపడే విధంగా చట్టాలు రూపొందించారన్నారు. వెంటనే ఈ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని లేకుంటే ఐక్య పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు కె.రత్నాజీ, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు పి.నాగేశ్వరావు, ఎఐటియుసి నాయకులు ఆచంట సత్యనారాయణ, ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె.మస్తాన్, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు

హామీలు తుంగలో తొక్కిన కూటమి సర్కారు

వైసిపి జిల్లా అధ్యక్షుడు చెల్లిబోయిన వేణు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలోకి తొక్కి వంచనకు గురి చేసిందని, ప్రజల జీవన ప్రమాణాలను కాలరాసిందని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. వైసిపి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసిపి పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, మాజీ హోం మంత్రి తానేటి వనిత, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, అనపర్తి, నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, జి.శ్రీనివాస నాయుడు, తలారి వెంకటరావు హాజరయ్యారు. సమావేశంలో వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా వంచనకు గురి చేసిందన్నారు. ప్రజాపక్ష పోరాటాన్ని సాగించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణపై చర్చించారు. కూటమి ప్రభుత్వ ప్రజా వంచన నేపథ్యంలో ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. జగన్ జిల్లా పర్యటనలను జయప్రదం చేసేలా పార్టీ శ్రేణులను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

జెఇఇ మెయిన్స్ పరీక్షల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జెఇఇ మెయిన్స్-2025 పరీక్షల నిర్వహణపై మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్ ప్రశాంతి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో పరీక్షలు నిర్వహించున్నారని తెలిపారు. ఐఒఎన్ డిజిటల్ జోన్ ఐడిజడ్ లూథర్‌గిరి, రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, లూథర్‌గిరిలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఆయా రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయన్నార. పరీక్షా కేంద్రంలోకి ఉదయం 7 గంటల నుంచి 8.30 వరకూ, మధ్యాహ్నం 1 గంట నుంచి 2.30 గంటల వరకూ విద్యార్థులను అనుమతిస్తారన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఇతర పరికరాలను అనుమతించబోమన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. 22న ఉదయం 890 మంది, మధ్యాహ్నం 884 మంది, 23న ఉదయం 886 మంది, మధ్యాహ్నం 884 మంది, 24న ఉదయం 885 మంది, మధ్యాహ్నం 886 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. 28 , 29, 30 తేదీలలో పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వివరాలు రెండు రోజుల్లో తెలియ జేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి టి.శ్రీనివాసరావు, సిటీ కో-ఆర్డినేటర్ ఎ.రాజేంద్రనాథ్, డిప్యూటీ తహశీల్దార్ వి.శ్రీనివాసరావు, వేగేశ్వరం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్, డిటి బివి.కృష్ణశాస్త్రి, వర్ష జైన్, విలేజ్ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

జెసి చిన్నరాముడికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

బకాయిల కోసం జెసికి యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ బకాయిల కోసం మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జెసి ఎస్.చిన్న రాముడుని కలిసి యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం అందించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ నేతృత్వంలో యుటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. 12వ పిఆర్‌సి కమిషన్ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయలకి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలకి రోడ్ మ్యాప్ ఇవ్వాలన్నారు. డిఎలు, పిఆర్‌సి ఎరియర్లు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ నగదు, సరెండర్ లీవులు, పిఎఫ్ లోన్లు బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే దశల వారీ ఉద్యమం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.రమేష్, కె.ప్రకాష్ తదితరులుఉన్నారు.

'ప్రకృతి' కూరగాయల ప్రదర్శన

సీతానగరం : సీతానగరం ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా ఎపిసిఎన్‌ఎఫ్ ప్రాజెక్టులో పని చేస్తున్న సిబ్బంది ప్రకృతి సాగు పద్ధతిలో పండించిన కూరగాయల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వంకాయలు, బెండకాయలు, క్యారెట్, ముల్లంగి, బీట్‌రూట్, చిలకడదుంప, బీరకాయలు, చిక్కుడు కాయలు, తోటకూర, పాలకూర, చుక్కకూర, మెంతికూర గోంగూర, కొత్తిమీర, బెల్లం వంటి కూరగాయల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల ద్వారా, ఒంటరి మహిళల ద్వారా కరివేపాకు పొడి, మునగాకు పొడి, పసుపు, బెల్లం వంటివి స్వయంగా తయారు చేసి వాటిని ప్రదర్శించారు.

23న అమర్‌రాజా ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

బొమ్మూరులోని ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 23న అమర్ రాజా కంపెనీలో ఉద్యోగాల కోసం నియామక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రధానాధికారి ఎల్ఆర్ఆర్.కృష్ణన్ ఒక ప్రకటన తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఐటిఐలో సివిల్ ట్రేడ్ తప్ప మిగిలిన అన్ని ట్రేడ్‌ల వారు అర్హులన్నారు. ఐటిఐలో ఉత్తీర్ణత, అప్రెంటీస్ సర్టిఫికెట్ కలిగిన వారు అర్హులన్నారు. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు వేతనంతో పాటూ పిఎఫ్, ఎస్ఎఎస్, గ్రాట్యూటీ ఇతర బెనిఫిట్స్‌ను కల్పిస్తారన్నారు. అంతేకాకుండా సబ్సిడీతో కూడిన భోజనం, హాస్టల్ వసతి సదుపాయాలు కల్పింస్తారన్నారు.

కార్టూన్ 'నిజం'



సత్రం భూముల వేలంలో రసాభాస

ప్రజాశక్తి - రాజానగరం

శ్రీ రాజా కాంద్రేగుల జోగి జగన్నాథరావు పంతులు బహుద్దూర్ వారి అన్నదానం సంత్రం పంట భూమి వేలం వాగ్వాదాల నడుమ సాగింది. మంగళవారం నిర్వహించిన ఈ వేలం మూడు గంటల పాటు అరుపుల కేకల మధ్య ముగిసింది. స్థానిక ఎంపిటిసి సభ్యుడు వల్లభశెట్టి వెంకటరమణ రూ.5.10 లక్షలకు వేలాన్ని దక్కించుకున్నారు. కలవచర్ల రోడ్డులో అన్నదాన సత్రానికి సంబంధించిన 25.16 ఎకరాల పంట భూమికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వివిఎస్ఆర్.ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యానిర్వహణాధికారి డి.సురేష్‌బాబు ఈ వేలాన్ని నిర్వహించారు. 2022లో జాతీయ రహదారి ఆనుకుని ఉన్న ఒక ఎకరం 55 సెంట్ల భూమిని రూ.3లక్షలకు వేలం దక్కించుకుని నేటికీ స్వాధీనం చేయలేదని దీనిపై సమాధానం చెప్పాలని వైసిపి మండల కన్వీనర్ దూలం పెద్ద అధికారులను నిలదీశారు. దీనిపై జనసేన, వైసిపి నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై ఇఒ మాట్లాడారు. దేవాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఆరు నెలల్లో చెల్లించిన నగదు మెత్తం రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వేలం నిర్వహిస్తున్న పంట భూమి కోర్టులో ఉంది కాబట్టి వెంటనే పాట నిలుపుదల చేయాలని గతంలో భూమి సాగు చేసుకుంటున్న ముత్యాల సత్యనారాయణ వినతిపత్రం ఇచ్చే ప్రయత్నం చేశాడు. దీనిపై సుమారు రూ.35.95 లక్షల భూమి శిస్తు బకాయి ఉందని అధికారులు తెలిపారు. దీంతో సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇఒ చేతిలో కాగితాలు లాక్కునే ప్రయత్నం చేశాడు. దీంతో జనసేన నాయకులు గళ్లా రంగా, జక్కంపూడి సూరిబాబు, తోట రామకృష్ణ అడ్డుకున్నారు. అధికారులపై దురుసుగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ వివాదాలతో మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు వేలం పాట నిర్వహించారు. దీనిలో 24 మంది పాల్గొన్నారు. హెచ్చు పాటదారుడు వల్లభశెట్టి వెంటరమణకు రూ.5 లక్షల 10 వేలకు వేలం దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో సత్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చెత్త లేకుండా చర్యలు : డిఎల్‌పిఒ

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - గోపాలపురం

గ్రామాల్లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కొవ్వూరు డిఎల్‌పిఒ వై.అమ్మాజీ అధికారులను ఆదేశించారు. గోపాల పురం పారిశుధ్యలోపం శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 21 వచ్చిన కథనానికి అధికా రులు స్పందించారు. ప్రభుత్వ పశు వైద్యశాల వద్ద ఉన్న చెత్తాను తొలగించారు. కొవ్వూరు డిఎల్‌పిఒ అమ్మాజీ ఈ పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామాల్లో చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకో వాలని తెలిపారు. పశు వైద్యశాల వద్ద చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి నెల చివరిలో ఇంటి పన్నులు వసూలు చేయా లని తెలిపారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందుగానే పైపు లైన్లకు మరమ్మతులు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి వి.అనురాధకు సూచించారు. పంచాయతీ సిబ్బంది కబీర్, సతీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షిస్తున్న డిఎల్‌పిఒ

నేరాలు ఘోరాలు

బాలికను వేధిస్తున్న బాలుడిపై దాడి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

చదువుకుంటున్న బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్న బాలుడిపై బాలిక తండ్రి మంగళవారం బ్లేడుతో దాడి చేశాడు. ఈ దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల చదువుకుంటున్న బాలికను, బాలుర పాఠశాల కు చెందిన పదో తరగతి బాలుడు ప్రేమ పేరుతో వేధిస్తుండటంతో గతంలో బాలిక తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అయినప్పటికీ బాలుడి ప్రవర్తనలో మార్పు రాలేదు. మంగళవారం మళ్లీ బాలికను వేధించడంతో, బాలిక తండ్రి బాబాసాహెబ్ వేధింపులకు పాల్పడుతున్న పదో తరగతి చదువుచున్న బాలుడిపై బ్లేడ్ తో దాడికి పాలపడ్డాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాలుడిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తీవ్రంగా గాయపడ్డ బాలుడికి చికిత్స అందిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బి.స్వామి తెలిపారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలో పామర్రు గ్రామానికి చెందిన బాలిక అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి మంగళవారం ఇన్‌ఛార్జి ఎస్ఐ ఎం.లక్ష్మణ్ వివరాలను తెలిపారు. పామర్రు గ్రామానికి చెందిన బాలిక ఈ నెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆమె తల్లి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశారు. బాలిక ఆచూకీ ఎంతవరకు తెలియకపోవడం తో ఈ కేసును పొక్సో కింద నమోదు చేశామని ఎస్ఐ వివరించారు. కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా, జైలుశిక్ష

ప్రజాశక్తి - జగ్గంపేట

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో అరెస్టు చేసిన పలువురికి న్యాయమూర్తి జైలు శిక్ష విధించారని సిఐ శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం సేవించిన 13 మందిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. ఐదుగురికి రూ. 10 వేలు చొప్పున జరిమాని విధించారని తెలిపారు. ఒకరికి 4 రోజులు, ముగ్గురికి 3 రోజులు, నలుగురికి 2 రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 10 మందికి ఒక్కొక్కరికి రూ.800 చొప్పున జరిమాన విధించారని తెలిపారు.

యువతిని మోసం చేసిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

యువతిని నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజమహేంద్ర వరం కొంతమూరుకు చెందిన యలమంచిలి పూర్ణ రేఖ బొమ్మూరు డైట్ కళాశాలలో డిప్లమో చేసేది. ఆ సమయంలో అదే కాలేజీలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆత్రేయపురం మండలంలోని వేలిచేరు గ్రామానికి చెందిన సిహెచ్.సురేష్‌కుమార్‌తో పరిచయం పెంచుకుంది. ఇది కాస్తా ప్రేమకు దారితీసింది. సురేష్ కుమార్ ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చేసరికి సురేష్ కుమార్ ముఖం దాటవేస్తున్నాడు. దీంతో ఆమె మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

ఇసుక లారీ సీజ్

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఉడుమూడిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని తహశీల్దార్ పి.శ్రీ పల్లవి మంగళవారం ఏటిగట్టుపై సీజ్ చేశారు. అనధికారికంగా ఇసుక తరలిస్తున్న సమాచారంతో అక్కడకు వెళ్లి లారీ సీజ్ చేశారు. పి.గన్నవరం మండల పరిధిలో ఏ విధమైన అధికారికంగా ఇసుకరాంపులు కేటాయించలేదని తహశీల్దార పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు..

కాలువలో పూడికను తీసిన రైతులు

ప్రజాశక్తి - యానాం

కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించాలని కోరినా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రైతులే పూడికను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఫ్రెంచి కెనాల్లో పెద్దఎత్తున పూడిక పెరిగిపోయింది. దీనిపై పలు దఫాలుగా పిడబ్ల్యుడి శాఖకు రైతులు ఫిర్యాదు చేశారు. అయినా వారిలో చలనం లేకపోవడంతో రైతులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రైతులు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి పూడికను తీతను ప్రారంభించారు. పూడిక తీతకు అయ్యే ఖర్చును ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సొంత నిధులు కేటాయించారు. ఇసుక కాలువ నుంచి దరియాలతిప్ప వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర పూడికతీత పనులు చేపట్టారు. సుమారు 30 మంది రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పూడికను తొలగించడంతో శివారు పంట పొలాలకు సైతం సాగునీరు అందుతుందన్నారు. సుమారు 120 మంది పిడబ్ల్యుడి ఎన్ఎంఆర్‌లు ఉన్నప్పటికీ ఉపయోగం లేదని రైతు నాయకుడు సబ్బతి లోకేశ్వరరావు పేర్కొన్నారు.

పుదుచ్చేరి ఎంపీని కలిసిన మాజీ ఎంఎల్ఎ పొన్నాడ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, ఎంపి వి.వైదిలింగంను ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అలాగే మాజీ సిఎం వి.నారాయణ సామి, సిఎల్‌పి లీడర్ వైద్యనాథన్‌లను ఆయన కలిశారు. వారికి తిరుమల తిరుపతి దేవస్థానం నూతన క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ది యానాం తెలగా కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు కాటంశెట్టి రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్దాని దినేష్ పాల్గొన్నారు.

ప్రతీ గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రతీ గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పని సరిగా ఉండాలని పాఠశాలల విద్యా శాఖ రాష్ట్ర డైరెక్టర్ విజయరామరాజు అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విద్యా శాఖ అధికారులు, ఎంఇఒలు, క్లస్టర్ హెచ్‌ఎంలతో జోనల్ స్థాయి వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ జోనల్ స్థాయి వర్క్‌షాప్‌లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్.షాన్‌మోహన్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ కేతన గార్గ్, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగమణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని జిల్లా, డివిజన్, మండల క్లస్టర్ స్థాయి మానవ వనరుల అధికారులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా మానవ వనరులు విభాగంలో భాగస్వామ్యం అయిన మేధావి వర్గంతో అవగాహనతో కూడిన శిక్షణా కార్యక్రమాలను చేపట్టామన్నారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలలో 6, 7, 8 విద్యార్థులున్న చోట విద్యార్థుల సంఖ్యను బట్టి ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తప్పని సరిగా వుండాలన్నారు. ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికి జిల్లా పరిపాలన యంత్రాంగం ప్రమేయం చాలా అవసరం అన్నారు. అందుకు అనుగుణంగా ఆయా సమన్వయ శాఖల అధికారులతో వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత జోడించే సంస్కరణల దిశగా అడుగులు వేయడం ముఖ్యం ఉద్దేశ్యం అన్నారు. నూతన ప్రతిపాదిత విధానంలో విద్యార్థుల సంఖ్యను బట్టి సాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ, బేసిక్ ప్రైమరీ, హైస్కూల్, హైస్కూల్‌గా పాఠశాలలను ఉన్నతీకరణ చేయాలన్నారు. దీని కోసం జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు, ఒక్కో క్లస్టర్ పరిధిలో 15 నుంచి 25 పాఠశాలలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీటిలో చేపట్టాల్సిన మార్పులు చేర్పులపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు క్లస్టర్ మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వారి అభిప్రాయాలను సమీకరించి ఒక సమగ్ర అధ్యయన నివేదిక రూపొందించనున్నట్లు తెలిపారు.

ప్రతి గ్రామ పంచాయతీ లేదా మున్సిపల్ వార్డులో మోడల్ ప్రాథమిక పాఠశాలను గుర్తించడానికి పాఠశాలల పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు, క్లస్టర్ స్థాయి, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా పాఠశాల సామర్థ్యం, సహజ సంప్రదింపుల సమగ్ర అధ్యయనం ఆధారంగా గుర్తింపు ప్రక్రియ జరగాలన్నారు. ఇందులో జిల్లా పాఠశాల విద్యాధికారి, డిప్యూటీ, మండల విద్యా అధికారులు, హెచ్‌ఎం, ఇతర అనుబంధ శాఖల అధికారులు, అభిప్రాయాలను సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. మహిళ, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాల్య సంరక్షణ, విద్య సజావుగా ఉండేలా, ఉమ్మడి అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలతో అనుసంధానించడం లేదా సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలను మార్చడం ద్వారా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దష్టి పెట్టడం, ఆమేరకు సూచనలు సలహాలు స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త డైరెక్టర్ జి.నాగమణి, డిఇఒలు, డిప్యూటీ డిఇఒలు, ఎంఇఒలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.


శిక్షణా సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు

ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి చిన్నరాముడు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం జిల్లకు నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను మార్చి నాటికి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిఆర్ఒ టి.సీతారామమూర్తితో కలిసి ఆయన డివిజన్, మండల స్థాయి అధికారులతో హౌసింగ్, హైవేలు, అంగన్‌వాడీడీ కేంద్రాలు, ఎన్‌పిసిఐ, ఎంఎస్ఎంఇ సర్వే, జిఎస్‌డబ్ల్యూఎస్ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తూర్పు గోదావరి జిల్లాకు నిర్దేశించిన 3,823 ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఈ ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రతి వారం టార్గెట్ 1,232 స్టేజి కన్వర్షన్‌లు చేయాలన్నారు. అందుకు మండలాలు వారీగా లక్ష్యాలు ఇచ్చామన్నారు. వివిధ స్థాయిల్లో నిలిచిన నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులను ప్రోత్స హించి ప్రోగ్రెస్ మెరుగు పరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మూడు అర్బన్ ప్రాంత పరిధిలో కొత్త లే-అవుట్‌లలో ఇళ్ల స్థలాలలకు భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలన్నారు. రుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో కొత్త ఇళ్ల కోసం సర్వే చేసి వాటి వివరాలు హౌసింగ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు.

జిల్లాలో 29 రూరల్ గ్రామాల్లో పిఎంఎవై ఆవాస్ ప్లస్ సర్వే మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసిన లబ్ధిదారులకు మరుగు దొడ్డి నిర్మాణం కోసం బిల్లులను జనరేట్ చేయాలన్నారు. బేస్‌మెంట్ స్టేజి నుంచి రూఫ్ లెవెల్ ఉన్న ఇళ్లకు ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ ద్వారా లబ్ధిదారులకు 90 పని దినాలు జనరేట్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు అదనంగా రూ.లక్ష రుణం మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ డి.భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు .

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జెసి చిన్నరాముడు

ఉత్తర వాహిని పుష్కరాల రేవు పరిశీలన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండలంలోని గేదె ల్లంకలో గల ఉత్తర వాహిని పుష్కరాల రేవు ప్రాంతాన్ని మంగళవారం ప్రభుత్వ విప్, స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో పర్యాటక, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి దుర్గేష్, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నా ఆహ్లాదకరమైన సముద్ర, నదీ తీర ప్రాంతాలతో పాటు పంట కాలువలు, కొబ్బరి తోటలు, వరి పొలాలు పర్యాటకులను విశేషం గా ఆకర్షించే విధంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నది మూడు పాయలు గేదెలంక ఉత్తర వాహిని వద్ద కలిసి ఉత్తరం వైపు ప్రవహించడం గొప్ప విశిష్టత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పరివాహక ప్రాంతాలను, పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దేందుకు కూటమి ప్రభుత్వం విశేషంగా కషి చేస్తుందని పర్యాటక, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్యంతో పిలిగ్రిమ్ టూరిజం, ఎకో టూరిజంతో పాటు వాటర్ స్పోర్ట్స్ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంతే కాకుండా ఈ ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటు చేస్తే అధిక సంఖ్యలో సందర్శకులను ఆకర్షించవ చ్చున్నారు. ఈ సౌకర్యాలని కల్పిస్తే టూరిజం కేంద్రంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమ ంలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొల్లకోటి దొరబాబు, తాడి నరసింహరావు, గుద్దటి జమి, గోదాసి పుండరీష్, అర్ధాని శ్రీనివాసరావు, ముత్యాల జయలక్ష్మి, దూడల స్వామి నాయుడు, మోకా బాల ప్రసాద్, అత్తిలి బాబురావులతో పాటు పలువురు పాల్గొన్నారు. **అమలాపురం:** మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం జిల్లాలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. అమలాపురంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు స్వగృహానికి మంత్రి దుర్గేష్ విచ్చేచారు. ఈ సందర్భంగా కూటమి నేతలు పలువురు ఆయనను కలిశారు. ముమ్మిడివరం మండలం గేదెలంక ఉత్తర వాహిని ప్రాంతాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూటమి నాయకులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అమలాపురం విచ్చేసిన మంత్రి స్థానిక కూటమి నాయకులతో భేటీ అయ్యారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తర వాహిని ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి దుర్గేష్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

ఆకుకూరల పంపిణీ

చాగల్లు : చిక్కాల గ్రామంలో 130వ నెంబరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వాటికలో భాగంగా పండించిన ఆకుకూరలను గర్భిణులు, బాలింతలకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మమ్మీ, సర్పంచ్ కోయ మణి, ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ అధికారి మమ్మీ మాట్లాడుతూ ప్రతి వారు తమ ఇంటి ఆవరణలో కూరగాయలకు, ఆకుకూరల మొక్కలను పెంచు కోవాలన్నారు. తద్వారా ప్రకృతి సహజమైన ఆకుకూరాలు అందుతా యన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుడ్ల సుబ్బలక్ష్మి, పి.నాగేశ్వం రావు, సూపర్‌వైజర్ టివి.పద్మావతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వైద్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత

ప్రజాశక్తి - కడియం

కూటమి ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ తెలిపారు. కొన్నేళ్ల క్రితం శ్రీకాకుళం జిల్లా నుంచి ఓ వలస కుటుంబం తమ గ్రామం వచ్చి జీవనం సాగిస్తుందన్నారు . ఇదే కుటుంబం నుంచి మోహన్ అనే వ్యక్తి ఉపాధి కోసం కరీంనగర్ వెళితే అక్కడ అనుకోకుండా ప్రమాదానికి గురయ్యాడు. స్వగ్రామం చేరుకున్న మోహన్ స్థానికంగా వైద్యుల ద్వారా చికిత్స పొందుతున్నాడు. మోహన్‌కు ఏమాత్రం నయం కాకపోవడంతో ఇంటికే పరిమితం అయ్యాడు. దీంతో మోహన్ కుటుంబం సర్పంచ్ రాంజీని ఆశ్రయించారు. స్పందించిన ఆయన కడియపులంక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మౌర్య, వైద్య సిబ్బందితో కలిసి మోహన్ ఇంటికి వెళ్లారు. డాక్టర్ మౌర్య రిపోర్టులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం జిజిహెచ్ వైద్యులతో మాట్లాడి ఆసుపత్రికి పంపించారు. మోహన్ కోలుకుంటు న్నట్లు సర్పంచ్ రాంజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలన్నారు. మోహన్ కుటుంబానికి అన్నివిధాలా సాయపడతానన్నారు.

సర్టిఫికెట్ పడిపోయినది

ఇస్కపట్ల కామేశ్వరి, తండ్రి: వెంకటరమణ, ముమ్మిడివరం మండలం, తానేలంక పంచాయతికి చెందిన నేను 2010లో 10వ తరగతి పూర్తి చేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము **ది. 21-01-2025న** ఆటోలో ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్కు లిస్టుల ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. వెంటనే మార్కుల లిస్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: ఇస్కపట్ల కామేశ్వరి,
తండ్రి: వెంకటరమణ,
డోర్ నెంబర్. 6-109, చినపేట, తానేలంక,
ముమ్మిడివరం మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం: 96764 03250

CHANGE OF NAME

I, SAYYAD NOOR, S/o Mowlana, and Residing at 2-20-15/10, Shanthi Nagar, Nidadavole, E.G.Dist., I have Changed my name from **SYED NOOR (OLD NAME)** to **SAYYAD NOOR (NEW NAME).** Henceforth I am being called as **SAYYAD NOOR** for all purposes.

డిఎస్‌పిని కలిసిన లయన్ జివి.రావు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా భాద్యతలు స్వీకరించిన బి.రఘువీర్ ను మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జివి.రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘువీర్‌ను ఆయన ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం రావు మాట్లాడుతూ యువ ఆఫీసర్ పట్టణానికి డివిజనల్ పోలీస్ అధికారిగా రావడం సంతోషదాయకం అన్నారు. డివిజన్ కు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

పెదగరువులో ఫ్యామిలీ ఫిజిషియన్

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు పెద్ద గరువు అంబాజీపేట పిహెచ్‌సి వైద్యాధికారి కెఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం మంగళవారం న్వహించి వైద్యసేవలు అందించారు. బిపి, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు అంగన్వాడీ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి, సిహెచ్ఒ నిస్సీ, ఎంపిహెచ్ఎ జివివికె.ప్రసాద్, ఎఎన్ఎమ్ నాగలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'పిజిఆర్ఎస్'లో అర్జీదారులకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం అమలులో అర్జీదారులకు ప్రాధాన్యతను ఇస్తూ నిర్వహణ తీరు పట్ల ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించాలని పిజిఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి డిఎల్ డిఒ ఎస్.త్రినాధరావు అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు పిజిఆర్ఎస్ అమలు తీరు, సందేహాల నివృత్తికై జిల్లాస్థాయి కార్యశాలను ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్ఇలు కృష్ణారె డ్డి, రామకృష్ణారెడ్డి, డిపిఒ శాంత లక్ష్మి, డ్వామా పీడీ మధుసూదన్, డిఎల్‌డిఒ ప్రభాకర్, ఎస్‌డిసి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి- అల్లవరం

గోడి గ్రామం కొత్త కాలనీలో విద్యుత్ ఘాతుకానికి గురై చిరంజీవి లాస్య చేతిని కోల్పోవడం, తల్లి తీవ్ర గాయాలు పాలైందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఎల్‌సి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంఘటనకు విద్యుత్ శాఖ పూర్తి నిర్లక్ష్యం కారణం అని, గతంలో అనేక పర్యాయములు విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతున్నాయని విద్యుత్ అధికారులకు స్తంభాలు మార్చమని ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదన్నారు. ఆ నిర్లక్ష్యం కారణంగానే చిన్నారి చేయి కోల్పోయిందన్నారు. దీనికి తక్షణమే అల్లవరం ఎలక్ట్రికల్ ఎఇ, డిఇని సస్పెండ్ చేయాలని, అదేవిధంగా చేతిని కోల్పోయిన చిన్నారి లాస్యకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బాలుడి మృతికి సంతాపం

గోడి గ్రామానికి చెందిన సిర్ర దుర్గారావు కుమారుడు సందీప్ రోడ్డు ప్రమాదంలో మతి చెందటం పట్ల ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ సంతాపాన్ని మంగళవారం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం తల్లిదండ్రులతో కలిసి ఐదు సంవత్సరాలు వయస్సు గల సందీప్ మోటార్ సైకిల్ పై హాస్పటల్ కు వెళు తుండగా గోడిలంక ఇందిరానగర్ దగ్గరలో కుక్క వేగంగా వచ్చి మోటార్ సైకిల్ లో పడటంతో తల్లిదండ్రులతో పాటు బాలుడు కింద పడ్డారు. ఈ ఘటనలో గాయపడిన బాలుడిని ప్రయివేటు హాస్పటల్ కు తరలించారు. చికిత్స అందిస్తుండగా బాలుడు మరణించాడు.

డీలర్ల రాత పరీక్షలో 75 మంది ఎంపిక

ప్రజాశక్తి - కొత్తపేట

రేషన్ డీలర్ల నియామకానికి సంబంధించి ఈనెల 19న నిర్వహించిన రాతపరీక్షలో75 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు ఆర్‌డిఒ పి.శ్రీకర్ మంగళవారం తెలిపారు. వీరికి 22, 23 తేదీల్లో ఆర్‌డిఒ కార్యాలయంలో ఉదయం10.30 గంటలకు మౌఖిక పరీక్ష నిర్వహిస్తారన్నారు. 22న కొత్తపేట, పి.గన్నవరం, రావులపాలెం, 23న అయినవిల్లి, ఆలమూరు, అంబాజీపేట, ఆత్రేయపురం మండలాల అభ్యర్థులకు మౌఖిక పరీక్ష నిర్వహించనున్నారు.

బాల్య వివాహాలను అరికట్టేందుకు సహకరించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరం పిహెచ్‌సి వైద్యాధికారి కెజె.ప్రశాంత్ కోరారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పి.గన్నవరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఒ విజయశ్రీ అధ్యక్షతన కిషోర్ వికాసం మండల సాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భేటీ బచావో భేటీ పడావో పథకంలో భాగం గా ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు పోషణ, వ్యక్తిగత పరిశుభ్రత,పోక్సో ఆక్ట్, సెల్ఫ్ డిఫెన్స్, వృత్తి విద్యాశిక్షణ, తదితర అంశాలపై మండల స్థాయిలో సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు వీరు గ్రామస్థాయిలో కిశోర బాలికలు, బాలురకు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజ కుమారి, జడ్‌పిటిసి సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు, మామిడికుదురు సర్పంచ్ గౌస్ మొహిద్దిన్, ఎంపిడిఒ కుసుమ వెంకటేశ్వరరావు, లూటుకుర్రు పిహెచ్‌సి వైద్యాధికారిణి రమ్య శైలజ, డిసిపి ఒ.ఉమాలక్ష్మి, ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి కె.జె ప్రశాంత్

22 నుంచి బాల ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - ఆలమూరు

ఈ నెల 22 నుండి 0 నుంచి 5 ఏళ్ల వయస్సు గల చిన్నారుల వరకు ఆధార్ నమోదుకు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలఆధార్ కేంద్రాలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ ఎ.రాజు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి అన్నారు. బాల ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు బాల ఆధార్ కేంద్రాల నిర్వహణపై మంగళవారం మండల స్త్రీ శక్తి భవనంలో వారి ఆధ్వర్యంలో బాల ఆధార్ నిర్వాహకుడు పాలూరి త్రిమూర్తులతో కలసి అంగన్వాడీలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. 22న ఆలమూరు, 23న ఉదయం చెముడులంక, మధ్యాహ్నం బడుగువానిలంక, 24న ఉదయం నర్సిపూడి, మధ్యాహ్నం నవాబుపేట, 25న ఉదయం జొన్నాడ, మధ్యాహ్నం మూలస్థానం, 27న చొప్పెల్ల, 28న ఉదయం చింతలూరు, మధ్యాహ్నం పెదపళ్ల, 29న ఉదయం పెనికేరు, మధ్యాహ్నం కలవచర్ల, 30న ఉదయం పినపళ్ల, మధ్యాహ్నం సంధిపూడి, సూర్యారావుపేట, 31న ఉదయం మడికి, మధ్యాహ్నం గుమ్మిలేరుల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బాల ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ నీటి సంఘాల ద్వారా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నీటి సంఘాల ఛైర్మన్లు అన్నారు. నీటి సంఘాల ఛైర్మన్లను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎ.రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. నీటి సంఘాల ఛైర్మన్లు కాలవ గట్లు, పంట బోదెల గట్లు ఆక్రమణలను తొలగించి మాకు సహకరించాలని ఎంపిడిఒ రాజు, తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబులకు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గాయపడిన దళిత యువకునికి పరామర్శ

ప్రజాశక్తి - అమలాపురం

మంత్రి వాసంశెట్టి సుభాష్ అనుచరులు దాడి చేసి గాయపరిచిన దళిత యువకుడు ను అమలాపురం ఏరియా ఆసుపత్రిలో సోమవారం రాత్రి మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ పరామర్శించి ధైర్యం చెప్పారు .వారి తల్లిదండ్రులతో మాట్లాడి బాధితులుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దళిత యువకుడు పై దాడి చేసిన వారందరినీ తక్షణం వారందరిని అరెస్టు చేయాలని బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు బాధితుడిని పరామర్శించిన వారిలో దళిత ఐక్యవేదిక కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు హర్ష కుమార్ తనయుడు జివి.శ్రీరాజ్, పొలమూరి మోహన్ బాబు, రేవు తిరుపతిరావు, నూకపెయ్యి చిన్న, గెద్దాడ బుద్ధరాజ్, కాట్రు వసంత్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, SYED YASEEN BASHA, S/o. SAYYAD RASHEED BASHA, Age 50 years, Male, Muslim, resident of D.No.8-107/1, Canal Road, Samisragudem, Nidadavole Mandal, E.G.Dt., I have changed my name from **Sayyad Yasin Basha (Old Name)** to **SYED YASEEN BASHA (New Name)** henceforth i am being called **SYED YASEEN BASHA, S/o. SAYYAD RASHEED BASHA** for all purpose.

CHANGE OF NAME

I, KOTHARI VIKRAM KUMAR JAIN, S/o. Kothari Kantilal Jain, D.No. 30-06-18, 2nd Floor, Besta Veedhi, Opp. Ramula vari Temple, Rajamahendravaram Urban E.G. Distrct, A.P., My name is changed name from **KOTHARI VIKRAM KUMAR** (Old Name) to **KOTHARI VIKRAM KUMAR JAIN** (New Name). Hence forth being called **KOTHARI VIKRAM KUMAR JAIN,** S/o. Kothari Kantilal Jain, for all purpose.

CHANGE OF NAME

I, SAPNA KUMARI JAIN, W/o. Rajendra Kumar Jain, D.NO. 9-21-11, Khaji Street, Rajamahendravaram (Urban), E.G. District, PIN: 533101, A.P., I have changed my name from **SAPNA JAIN** (Old Name) to **SAPNA KUMARI JAIN** (New Name). Hence forth Iam being called **SAPNA KUMARI JAIN,** W/o. Rajendra Kumar Jain, for all purpose.

CHANGE OF NAME

I, KAPILA SRAVANTHI, W/o. Kapila Phani Bhaskar, D.NO. 2-66, Vemana Street, Opp. Dowlaiswaram, Rajamahendravaram Rural, E.G. District, PIN: 533125, A.P., My name is changed name from **VISSAPRAGADA SRAVANTHI** (Old Name) to **KAPILA SRAVANTHI** (New Name). Hence forth being called **KAPILA SRAVANTHI,** W/o. Kapila Phani Bhaskar, for all purpose.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం పట్టణం, కడకట్ల కాపురస్తులు యంత్రపాటి సిద్దిరాజు తండ్రి: బులి గోతియ్య గారు మాకు యిచ్చిన సంజాయిషీ మేరకు

ది. 18-01-2025 వ తేదిన మధ్యాహ్నం 2-00 గంటల సమయములో **ఎల్.ఐ.సి. బాండ్ నెం. 1) 805786385 2) 805779059** స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాడేపల్లిగూడెం వారు నా క్లయింటు పేరున జారీ చేసిన **చెక్ బుక్ లీఫ్స్ నెంబర్స్ 039266 to 039290, 039391 to 039440, 947531 to 947630, 667831 to 667930** మరియు హెచ్.డి.ఎఫ్.సి. తాడేపల్లిగూడెం వారు నా క్లయింటు పేరున జారీ చేసిన బ్యాంకు చెక్ బుక్ లీఫ్స్ నెంబర్స్ **000031 to 000055, 000006 to 000030** పట్టుకొని తాడేపల్లిగూడెం నుండి రాజమండ్రి వయా నల్లజర్ల మీదుగా రాజమండ్రి వెళుతూ వుండగా మధ్యలో దేవరపల్లి సెంటర్ లో జిరాక్స్‌లు తీసుకొనుటకు వెళ్లుచున్న సమయములో పైన ఉదహరించిన పత్రములు కలిగిన బ్యాగ్ మార్గ మధ్యములో పడిపోయినది. అతను ఎంత వెతికినా గాని కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింటుకు అందచేయగలరు. దొరికిన వారు ఎటువంటి లావాదేవీలు ఆ పత్రములతో జరిపిన యెడల మా క్లయింటు బాధ్యులు కారని తెలియజేయుచున్నాను.

నా క్లయింటు చిరునామా:

యంత్రపాటి సిద్దిరాజు	**సాలి కొండలరావు**
31వ వార్డు, కడకట్ల	అడ్వకేట్,
తాడేపల్లిగూడెం - 534 101	తాడేపల్లిగూడెం
సెల్: 9155514569	సెల్: 9866602908

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం పట్టణం, కడకట్ల కాపురస్తులు ముప్పిడి జోషీబాయి భర్త: యంత్రపాటి సిద్దిరాజు గారు మాకు యిచ్చిన సంజాయిషీ మేరకు

ది. 18-01-2025 వ తేదిన సుమారు మధ్యాహ్నం 2-00 గంటల సమయములో నా క్లయింటు భర్తగారైనటువంటి యంత్రపాటి సిద్దిరాజు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాడేపల్లిగూడెం వారు నా పేరున జారీ చేసిన **చెక్ బుక్ లీఫ్స్ నెంబర్స్ 358781 to 358830, 002396 to 002495,** అనగా **358801, 358805, 358806, 358807, 358808, 358810, 358811, 358812, 358814, 358815, 358816, 358817, 358818, 358820, 358821, 358822, 358825, 358826, 358828, 358829, 002405, 002418, 002419, 002420, 002421, 002422, 002423, 002434,** మరియు హెచ్.డి.ఎఫ్.సి. ఏలూరు వారు నా పేరున జారీ చేసిన బ్యాంకు చెక్ బుక్ లీఫ్స్ నెంబర్స్ **000001 to 000005** పట్టుకొని తాడేపల్లిగూడెం నుండి రాజమండ్రి వయా నల్లజర్ల మీదుగా రాజమండ్రి వెళు తూ వుండగా మధ్యలో దేవరపల్లి సెంటర్ లో జిరాక్స్‌లు తీసుకొనుటకు వెళ్లుచున్న సమయములో పైన ఉదహరించిన పత్రములు కలిగిన బ్యాగ్ మార్గ మధ్యములో పడిపోయినది. అతను ఎంత వెతికినా గాని కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింటుకు అందచేయగలరు. దొరికిన వారు ఎటువంటి లావాదేవీలు ఆ పత్రములతో జరిపిన యెడల మా క్లయింటు బాధ్యులు కారని తెలియజేయుచున్నాను.

నా క్లయింటు చిరునామా:

ముప్పిడి జోషీబాయి	**సాలి కొండలరావు**
31వ వార్డు, కడకట్ల	అడ్వకేట్,
తాడేపల్లిగూడెం - 534 101	తాడేపల్లిగూడెం
సెల్: 9542098562	సెల్: 9866602908